మహిళా న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయండి



3లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవా..?



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 55 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 21 ఫిబ్రవరి 2026

## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం

వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం

హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పర్యవేక్షణ

సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం



2లో

## కర్రెగుట్టలో పేలిన ఐఇడి బాంబు

- జవాన్‌కు తీవ్ర గాయాలు.. హైదరాబాద్‌కు తరలింపు



ములుగు,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్): జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పాముసూరు సమీపంలోని కర్రెగుట్టలో జవానులు సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా ఐఈడీ బాంబు పేలి జవానుకు గాయాలయ్యాయి. మిగతా2లో...

## డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

ఎపి పోలీస్ అధికారుల తీరుపై మండిపడ్డ సుప్రీం

నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ఆదేశం



2లో

## ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి



● సాంకేతిక విప్లవంలో ఇదో అంకం ● మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ ● ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి ● హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం ● ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో మిగతా2లో...

## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

● వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం ● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి



**వాషింగ్టన్,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే పక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతర వాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న మిగతా2లో...

## డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

- తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్‌గా టెక్నాలజీ
- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం మిగతా2లో...

## సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

● గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి

● క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ అట్టహాసంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మిగతా2లో...





2లో

## ఎప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

- జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు

## ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

● ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు ● పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి ● దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి ● కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో మంత్రి తుమ్మల



**కామారడ్డి,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖతో పాటు మిగతా2లో...

## స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి





**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి మిగతా2లో...

## హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

వాస్తవాలకు దగ్గరగా నిధుల కేటాయింపు

అధికారంలోకి వచ్చి 800 రోజులైనా దిక్కులేదు

ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు





**సిద్దిపేట,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మిగతా2లో...

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శ కాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు.

గత పారిశ్రామిక విప్లవాల సమయ ంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరిం చారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు.

ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొ న్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరిం త విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాస్ఫి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య పక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ్గ÷శ్లైలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

(మొదటి పేజీ తరువాయి)

చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూ.ల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవిలు పాల్గొన్నారు.

# సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మార్చ్‌తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు.లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు. క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి. ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది. ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడవండి అప్పుడే జీవితం బాగుటుంది. గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు. తెలంగాణ అంతటా క్రీడా స్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వివరించారు. ఆటలను టైం పాస్ గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి.దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని సూచించారు.

# హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో జరుగుతన్న జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సమగ్ర దర్యాప్తు చేస్తారా లేక..కేసును సిబిఐకి అప్పగించమంటారా అని నిలదీసింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఈకేసును విచారించింది. నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఆనాడు ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు కుమ్మక్కయ్యారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిఫాల్ట్ బెయిల్ వచ్చేలోగా ఛార్జిషీట్ దాఖలు చేశారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అప్పట్లో తప్పుచేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించింది. డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిలదీసింది. కేసు ట్రయల్ కోసం హైకోర్టు సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఆదేశించింది. రోజువారీ విచారణ జరిగిలా చూడాలని పేర్కొంది. మార్చి 31లోపు ప్రత్యేక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని హైకోర్టుకు సూచించింది. హైకోర్టు ఈ కేసులో జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని పేర్కొంది. నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి దర్యాప్తు చేయడం రాకపోతే సీబీఐకి కేసును అప్పగించాల్సి వస్తుందని సీజేఐ హెచ్చరించారు.

# ఎప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్ఐఆకు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఞబోయే ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా అవకాశాల గని.. అపారమైన టాలెంట్ పూల్ మా బలం అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణాలో ఏఐ పరిశోధలు, ఆవిష్కరణలకు ప్రభావశీలమైన టాలెంట్ పూల్ ఉందని తెలిపారు. ఏఐ సమ్మిట్ లో స్వీడన్ వాణిజ్య ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.ఏఐ ఓ గేమ్ ఛేంజర్. దాన్ని మచ్చిక చేసుకోవాలి. మన నైపుణ్యాలకు పదును పెట్టుకుని దానిని నియంత్రణలోకి తెచ్చుకోవాలి.పెట్టుబడులకు తెలంగాణా స్వర్గధామం లాంటిది. కొత్తదనానికి రాష్ట్రం ఎప్పుడూ స్వాగతం పలుకుతూ ఉంటోంది.దీనికి అనుకూలమైన ఎకోసిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేశాం. నిరంతర విద్యుత్తు సరఫరా, స్థిరమైన విధానాలు అమలు చేస్తున్నాం అని వివరించారు.

# ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు.

# కర్రెగుట్టలో పేలిన ఐఇడి బాంబు

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్రెగుట్టల్లోని పాముసూరు, జెల్లా గ్రామాల సమీపంలో 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బృందాలు శుక్రవారం సెర్చ్ అపరేషన్ నిర్వహించాయి. ప్రమాదవశాత్తు ఐఈడీ బాంబు పేలి నవజీత్ అనే జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పోలీసు బృందాలు పాముసూరు నుంచి జెల్లా గ్రామానికి రోడ్డు వేసే క్రమంలో 11 ఐఈడీ బాంబులను గుర్తించి నిర్వీర్యం చేశారు. 12 వ బాంబును గుర్తించి నిర్వర్యం చేసే క్రమంలో పేలి ఈ ప్రమాదం జరిగింది. జవాన్ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటినా వెంకటాపురం తరలించి హెలికాప్టర్‌లో మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు.

# కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డకి అస్వస్థత

## - హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహిళా న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయండి

**● వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ**





**హన్మకొండ ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**అవనిలో సగమైన మహిళలు సమాజంలో ఎన్నో సమస్యలు ఎదుర్కుంటున్న న్యాయ వ్యవస్థలో కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అట్టి సమస్యలపై ఈ నెల 28న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరుగు మహిళా న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర సదస్సుకు మహిళా న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులతో కలసి శుక్రవారం సదస్సు గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలు న్యాయ వ్యవస్థలో రాణిస్తునపటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని, ఐక్యతతో ఆ వివక్షను ఎదుర్కొని సమాన అవకాశాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదుల సదస్సుకు ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, విశిష్ట అతిథులుగా జస్టిస్ తిరుమలదేవి ఈడ, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే హాజరవుతారని, భారతీయ న్యాయ వ్యవస్థ దాని పితృస్వామ్య స్వభావం మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రాసిక్యూటర్లు వారి వృత్తిపరమైన అభివృద్ధి పరిష్కారాలలో ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై హై కోర్టు రిటైర్డ్ జడ్జి జి రాధారాణి సందేశం ఇస్తారని తెలిపారు. న్యాయ రక్షకులను రక్షించండి, మహిళా న్యాయవాదులపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయవాదుల రక్షణ చట్టం యొక్క రాజ్యాంగ అవసరం అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ న్యాయవాది ఆర్ గంగాభవాని, ఉన్నత న్యాయస్థానాలలో మహిళా న్యాయమూర్తులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పదవీకాల స్థానాలతో సహా జనాభా దామాషా రిజర్వేషన్లను అమలు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం, బార్ కౌన్సిల్‌లు బార్ అసోసియేషన్ల ఎన్నికలలో మహిళా వాటాలో బహుజన కోటా తగిన ప్రాతినిధ్యం అనే అంశంపై ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ రిటైర్డ్ అధికారి పి సత్యనారాయణ మూర్తి సందేశం ఇస్తారని తెలిపారు. వరంగల్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిల్ల రాజేంద్రప్రసాద్,
వరంగల్ జిల్లా కన్వీనర్ విలాసాగరం సురేందర్ గౌడ్, హనుమకొండ బార్ కన్వీనర్ పూసపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు చింత సాంబశివరావు, సి మల్లేష్, సుందర్ రామ్, రమాదేవి, ఉమా గౌడ్, శ్రీలత, అన్నపూర్ణ, అనిత, రాధిక, సుప్రజ, సుల్తానా, పద్మ యాదవ్, సంధ్య, జయశ్రీ, రజిత, బిందు ప్రియ, మౌనిక, జలజ, జి ఆర్ శ్రీనివాస్, దండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవా..?

**● షాప్ యజమానులు, వ్యాపారుల అశ్రద్ధపై పట్టణ ప్రజలు ఆగ్రహం**

**కల్లూరు, ఫిబ్రవరి 20 (సిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో కల్లూరు మెయిన్ రోడ్ నందు, రోడ్లు, కాలువలు, ఖాళీ స్థలాలు, ఇతర ప్రజా ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై ఇకపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు స్పష్టం చేసే అవకాశం కనబడుతుంది. గతంలో ఎవరికి నచ్చినట్టు వారే రోడ్లపై షాపుకు సంబంధించిన వ్యర్ధపదార్థాలు, చెత్తాచెదారం రోడ్లపై విసిరేయడంతో రోడ్లు అంత అపరిశుద్ధంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా షాప్ యజమానులు, హోటల్ నిర్వాహకులు, చిరు వ్యాపార సంస్థల అశ్రద్ధ కారణంగా పట్టణంలో పరిశుభ్రత దెబ్బతింటోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా రోడ్లపై చెత్త వేయడం చట్ట విరుద్ధమని అధికారులు హెచ్చరిస్తున్న నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తున్న తీరు కనబడుతుంది. మున్సిపల్ చట్టాలు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల ప్రకారం ప్రజా ప్రదేశాల్లో చెత్త వేయడం నేరంగా పరిగణించబడుతుంది. నూతనంగా మున్సిపాలిటీ కావడం నూతన పాలకవర్గం ఏర్పాటు చేయడం ద్వారా కల్లూరు మెయిన్ సెంటర్ కి కొత్త కల కనపడుతుంది. గతంలో అడిగేవాడు లేడని ప్రవర్తించిన తీరుపై రోడ్లపై చెత్త వేసే వారిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం యాక్ట్ ప్రకారం నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎవరైనా చెత్త వేస్తూ పట్టుబడితే తక్షణమే స్పాట్ ఫైన్ విధించడంతో పాటు మరలా పునరావృతమైతే భారీ జరిమానాలు విధించే అవకాశం లేకపోలేదని చట్టం చెబుతోంది. అవసరమైతే చట్టపరమైన కేసులు నమోదు చేయడమే కాకుండా, వ్యాపార సంస్థల లైసెన్సులు రద్దు చేయడం లేదా సీజ్ చర్యలు కూడా తీసుకునే అవకాశం కూడా ఉంది.ప్రతి గృహ యజమాని, షాప్ యజమాని చెత్తను తడి, ఎండగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాల్సిందేనని ఒకపక్క అధికారులు తెలుపుతున్నారు. అశ్రద్ధ, నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై రాజీ లేకుండా చర్యలు ఉంటాయని జిల్లా అధికారులు హెచ్చరించారు. ఇప్పటికైనాపరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి ప్రతి పౌరుడు సహకరించాలని మున్సిపాలిటీ చట్టం చెబుతోంది.

# గ్రామీణ స్థాయి నుంచే అంతర్జాతీయ ఛాంపియన్లుగా తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**● వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**






**హనుమకొండ ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్‌రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచే క్రీడా ప్రతిభను వెలికితీసి, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా క్రీడాకారులను తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.2036 ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాలు సాధించే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. అథ్లెటిక్స్ విభాగాన్ని హనుమకొండకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి కి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమ న్నారు.ఆటల్లో గెలుపుఓటములు సహజమని,ఆటల్లో పాల్గొనడమే ఒక విజయం అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు.క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, మెంటల్ ఫిట్నెస్, ఫిజికల్ ఫిట్నెస్ రెండూ అత్యంత ముఖ్యమని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు కీలకమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని



భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎమ్మెల్యే కృషితో సింథటిక్ ట్రాక్, బాక్సింగ్ స్టేడియం వంటి సదుపాయాలు పూర్తయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా క్రీడా అధికారి అశోక్, జనరల్ సెక్రటరీ సారంగపాణి, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, సెక్రెటరీ ప్రతాప్,పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి,ఏసీపీ నరసింహారావు, ఇతర క్రీడా అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు రెండవ రోజు విజయవంతం..



**హన్మకొండ ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ సదస్సు రెండవ రోజు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కే రజనీలత మరియు రాజశేఖర్ పాల్గొని ప్రారంభించారు. జంతు శాస్త్ర విభాగ అధిపతి దినేష్ మరియు కన్వీనర్ పి రోహిణి, కోఆర్డినేటర్లు డాక్టర్ పి గౌరీ డాక్టర్ వి రాజయ్య డాక్టర్ యు స్వామి కార్యక్రమాన్ని నిర్వహించారు. డా సాంబ రెడ్డి, టెక్సాస్ యూనివర్సిటీ, అమెరికా నుండి ఆన్లైన్ విధానంలో డ్రగ్ డిస్కవరీ అనే అంశంపై ప్రసంగించారు. ప్రొఫెసర్ ఉమా జవహర్లాల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుండి హాజరై ఆరోగ్య పరిరక్షణలో చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యత పై ప్రసంగించారు. కే రాజేందర్ రావు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ హైదరాబాద్ , ఆరోగ్యంపై కేలరీల ప్రభావం మరియు జన్యువుల పై వాటి ప్రభావాన్ని గురించి వివరించారు. తరువాత ప్రొఫెసర్ జి సమిత కాకతీయ యూనివర్సిటీ, బయో మెడికల్ రీసెర్చ్ లో జంతువులను ఉపయోగించడం గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ అంతర్జాతీయ సదస్సులో భాగంగా వివిధ యూనివర్సిటీలో కాలేజీల నుంచి విచ్చేసిన పరిశోధక విద్యార్థులు వారి యొక్క పరిశోధనా పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ సదస్సు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరిగింది.

# సర్వోదయ చరక శిక్షణలో గాంధీజీ సిద్ధాంతాలపై దృష్టి



**హన్మకొండ ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సర్వోదయ చరక' శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ శిక్షణలో పార్టీ బలోపేతం, సిద్ధాంతాల ప్రచారం, నాయకత్వ నైపుణ్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో మహాత్మా గాంధీ ఆవిష్కరించిన సర్వోదయ భావజాలం, చరక ప్రాధాన్యం, స్వయం సమృద్ధి సూత్రాలపై వివరించారు. భవిష్యత్ తరాలకు దృఢమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే ఈ శిక్షణల లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకుడు బొచ్చు జెమిని, ట్రైనర్లు ప్రియాంక, భాగాది రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ ద్వారా పార్టీ కేడర్‌లో చైతన్యం పెంపొందించడంతో పాటు గాంధీ సిద్ధాంతాల అమలుపై కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్




**ములుగు జిల్లా,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ ముస్నేపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో పలువురి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను తొందరగా పూర్తి చేసి మంత్రి సీతక్క గారి చేతుల మీదుగా గృహ ప్రవేశం చేసుకునేలా పనులను పూర్తి చేయాలని సూచించారుఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,గ్రూజా మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి,గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్,వార్డు సభ్యులు పొట్టేపాక శ్రీనివాస్,జక్కుల రవి సీనియర్ నాయకులు తదితరులు హాజరయ్యారు

# ఎస్సీ, ఎస్టీల పట్ల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి

**● మాల మహానాడు సంఘం సభ్యులు నిరసన**

**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 20 (ఆంధ్రప్రదేశ్: పీ.సి.డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు ఎన్ ఆర్.అశోక్, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సీ ఎస్టీల పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు వాపోయారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పుంగనూరు కి చెందిన మహేష్ అనే వ్యక్తికి 2004వసం.లో రాంపల్లి వద్ద 5సెంట్లు భూమి పట్టా మంజూరు చేయడం జరిగిందని,సదరు భూమిని పెద్దపంజాణి మండలానికి చెందిన రేఖ అను మహిళకు రెవిన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆయన వాపోయారు. రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.



# శుక్రవారం సభ ద్వారా ప్రజారోగ్య పర్యవేక్షణ: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**గంగాధర ఫిబ్రవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో ఈరోజు శుక్రవారం సభల్లో అంగన్వాడి, వైద్య సిబ్బంది ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండి మండలం చాకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ తల్లీపిల్లల ఆరోగ్యానికి, పోషణకు శుక్రవారం సభ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి సందేహాలు ఉన్నా శుక్రవారం సభలో ప్రభుత్వ వైద్యునికి తెలియజేయాలన్నారు. ప్రతినెలా అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గ్రామాల వారీగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన నివేదిక తెప్పించుకొని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న శిశువుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అలాంటి పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను ఎన్ఆర్సి లో చికిత్స అందించి సాధారణ బరువు పెరిగేలా చూస్తున్నామని తెలిపారు. శుక్రవారం సభలో 95 శాతం మంది మహిళలు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారని, 245 మంది మహిళలకు రెండవ దఫా స్క్రీనింగ్ పూర్తయిందని, ఇది మంచి విషయమని అన్నారు. శుక్రవారం సభలో ఏర్పాటు చేసే హెల్త్ క్యాంపులను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సర్పంచులు శుక్రవారం సభ నిర్వాహణకు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షలు పూర్తయ్యేంతవరకు పిల్లలను కచ్చితంగా ప్రతిరోజు బడికి, ప్రత్యేక తరగతులకు పంపించాలని కోరారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, శిశువులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, గ్రామ సర్పంచ్





పురం మాధవి, ఉపసర్పంచ్ వేముల శేఖర్, సిడిపిఓ నర్సింగారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య



**ములుగు జిల్లా,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ములుగు మండలం జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న గుంటూరుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి కుమారుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య గారు పాల్గొని ఇందిరమ్మ ఇంటికి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు నూతన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసిన వారికి కుంజా సూర్య గారు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శుక్రవారం సభలో పాల్గొన్న గ్రామ సిబ్బంది, ప్రజలు




**గంగాధర ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లో ఈరోజు ఆచంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం సభలో గ్రామ సర్పంచ్ ఆరె తేజశ్రీ రాజశేఖర్ మరియు ఉప సర్పంచ్ గార్ల ఆధ్వర్యంలో అక్షర బ్యాసం లో భాగంగా పిల్లల గ్రోత్ గురించి ఆర్బీఎస్కే డాక్టర్ పి సురేష్ డాక్టర్ ఎస్ ప్రతిభ ఏఎన్ఎం స్వప్న ఫార్మాసిస్టు రాజశేఖర్ పాల్గొని చిన్న పిల్లలకి హెల్త్ చెకప్ చేసి ఆరోగ్య సూచనలు బరువు తక్కువ ఉన్న పిల్లలకి ఎన్ఆర్సికి రిఫర్ చేసినారు పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు ఆరోగ్య సంబంధ ఆలోచనలు సూచనలు ఇచ్చినారు.

## గంగాధర క్రికెట్ టీమ్‌కు టీషర్ట్స్ స్పాన్సర్స్ చేసిన ఉప్పు ప్రశాంత్ కోల అనిల్ కుమార్




**గంగాధర ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలో గత పదిహేను రోజుల నుండి జరుగుతున్న ఎడ్ల అనిల్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో దాదాపు 80 జట్లు పాల్గొన్నాయి. రెండోవ రౌండ్ మ్యాచ్ లు ప్రారంభం అయ్యాయి, టోర్నమెంట్ లో గంగాధర క్రికెట్ జట్టు కు టీషర్ట్స్ స్పాన్సర్స్ చేసిన ఉప్పు ప్రశాంత్ కోల అనిల్ కు గంగాధర క్రికెట్ అసోసియేషన్ ద్వారా ప్రత్యేక ధన్యవాదములు. ప్రోగ్రాంలో పాల్గొనవారు. బి ఆర్ ఎస్, యువ నాయకుడు, ఠాగూర్, వివేక్, ఉపేందర్, నరేష్, కరుణాకర్, హేమంత్, విష్ణు, విజయ్, శ్రీనువాస్, ప్రదీప్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపణ మహోత్సవం

**● హాజరైన మంత్రి**

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**మేడిపల్లి/ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్లో శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించిన అర్చకులు ప్రతిష్టమూ ర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి అర్చనలు అభిషేకాలు హోమాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## చైర్మన్ మోహన్‌ను సన్మానించిన కౌన్సిలర్లు

**● మున్సిపాలిటీ అభివృద్ధి మా లక్ష్యం**






**కల్లూరు, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన ధరావత్ మోహన్ నాయక్ ను కౌన్సిలర్లు, నాయకులు సన్మానించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ 19వ వార్డ్ కౌన్సిలర్లు ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ, 12 వ వార్డ్ కౌన్సిలర్లు ఎండి ఇస్మాయిల్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దామాల సురేష్ ఆధ్వర్యంలో చైర్మన్ ను స్వీట్స్ తినిపించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి మా లక్ష్యం అని ఆయన అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు అందరం కలిసి పనిచేద్దామని అన్నారు. ప్రజల సమస్యలే అజెండగా తీసుకొని ప్రతి వార్డు నందు ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన వెంకటరత్నం, పవన్, ఆళ్లకుంట నరసింహారావు, వేము దినాకర్, మేకల రవికుమార్, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు లు పాల్గొన్నారు.


## పాఠశాలకు ఆర్.ఓ వాటర్ ప్లాంట్ యంత్రం విరాళం..



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 20: (ఆంధ్రప్రదేశ్: పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి.):** పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని పుదిపట్ల గ్రామంలో ఉన్నబిప్రభుత్వ పాఠశాలకు బెంగళూరుకు చెందిన ప్రసాద్ రెడ్డి, ఆయన తనయుడు ప్రణయ్ రెడ్డి మరియు కుటుంబీకులు ఆర్. ఓ వాటర్ ప్లాంట్ యంత్రాన్ని విరాళంగా అందించడం జరిగిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజా తెలిపారు. వాటిలో సుమారు ఒక లక్ష రూపాయలు ఉంటుందని ఆమె అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు. పుదిపట్ల పాఠశాలకు తమ వంతు సాయంగా విరాళం అందించాలని గ్రామస్తులు ప్రసాద్ రెడ్డి ని కోరగా ఆయన ఆర్. ఓ వాటర్ ప్లాంట్ ను బహుకరించారని ఆమె అన్నారు. దాతలకు విద్యా కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొడవటంచలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పునఃప్రతిష్ఠ వేడుకలు...





**జయశంకర్ జిల్లా రేగొండ ఫిబ్రవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కొడవటంచ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి పునఃప్రతిష్ఠ కార్యక్రమ లో భాగంగా ఈరోజు వేద పండితులతో స్వామివారి విగ్రహాలకు శుద్ధి కార్యక్రమం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు. గజ స్తంభానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు . ఆలయ చైర్మన్ సంపత్ రావు. ఎర్రబెల్లి రవీందర్రావు. సర్పంచ్ మొగిలి. గూడపల్లి సర్పంచ్ రాజేశ్వరరావు. ఆలయ ఈవో ఆలయ ధర్మకర్తలు కటకం సదయ్యల .ఆధ్వర్యంలో పంచామృతులతో శుద్ధి చేయించారు.

## వివేకానంద వివేకానంద విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపిక





**గంగాధర ఫిబ్రవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో రాష్ట్రస్థాయి పోటీలకు వివేకానంద విద్యాలయం విద్యార్థుల ఎంపికకరీంనగర్ జిల్లా పరిధిలో ఇటీవల నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ 2వ ఎడిషన్ క్రీడా పోటీలలో వివేకానంద విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చాటినఎం. మణిశంకర్ (ఖో ఖో)ఎస్. అక్షయ కీర్తి (హ్యాండ్బాల్)రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో ఖో ఖో క్రీడలు నల్గొండ జిల్లాలో, హ్యాండ్బాల్ పోటీలు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించబడనున్నాయని జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి అభినందనీయమని, క్రీడలలో సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి , ఉషారాణి , అనంతారెడ్డి , హెడ్ మాస్టర్ నర్సింగరావు మరియు పాఠశాల అధ్యాపక బృందం అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము గంగుల కమలాకర్‌కు లేదు...

**● నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలి...**

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్....**



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని, తాను సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక, పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు శనివారం రోజున గుగ్గిల రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించలేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం, దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని, ఇది ఆయన సిగ్గుమాలిన తనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిల్లపు ఇంటిపై, వాసాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని, భయపడ్డారన్నారు. గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో.. దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు నీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు. గుగ్గిళ్ళపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని నీలాగా భూమాఫియాను ప్రోత్సహించి, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని.. ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు మానుకొని మూసుకొని కూర్చొని ఉండాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను రాజకీయంగా బొంద పెట్టడమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో, బిజెపి పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తావో చూస్తామని, మేము సవాల్ విసురుతున్నమనీ, ఈ సవాలుకు నువ్వు కట్టుబడి ఉండు నీకు దమ్ముంటే గెలిచి చూపించు, నువ్వు ఎలా గెలుస్తావో మేము చూస్తామని సవాల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశాం, కేవలం డబ్బుకు నీ ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజావిశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు.

# ప్రజా క్షేత్రంలోనే పాలన.. కార్యకర్తలే మా బలం !

- మంత్రి పొంగులేటి ఆశయాలకు అనుగుణంగా ఏదులాపురం అభివృద్ధి
- మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత కార్యాలయాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి
- అట్టహాసంగా ప్రారంభోత్సవం.. తరలివచ్చిన శ్రేణులు




**ఏదులాపురం, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** "అధికారం అంటే గద్దె మీద కూర్చోవడం కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమించడం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సాయి గణేష్ నగర్ (రోడ్డు నంబర్ 8)లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. **మంత్రి సంకల్పానికి తోడుగా..** ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "ఈ కార్యాలయం కేవలం నాలుగు గోడల మధ్య నడిచేది కాదు.. ఇది ప్రజల కష్టాలను పంచుకునే వేదిక కావాలి. చైర్‌పర్సన్ అనిత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సమస్యలను కూడా ఈ కార్యాలయం వేదికగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. **అభివృద్ధిలో రాజీపడం..** మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తనకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఏ.), ఏటూరునాగారం ఆధ్వర్యంలో, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేదీ: 05-03-2026 (గురువారం) ఉదయం 10:00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండలో జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమం) నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాలో పాల్గొనదలచిన అభ్యర్థులు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఏఎన్ఎం, జీఎన్ఎం, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ తదితర అర్హతలలో ఏదైనా పూర్తి చేసి ఉండవలెను. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ బయోడేటా (రిజ్యూమ్) మరియు విద్యార్హతల జిరాక్స్ ప్రతులతో లితేదీ: 05-03-2026 (గురువారం) ఉదయం 10:00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండలో జరిగే జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమం)లికు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా చిత్రా మిశ్రా, ఐ.ఏ.ఎస్., ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ ఏటూరునాగారం ఒక ప్రకటనలో తెలిపారు.

## డా. వడ్నాల ప్రభాకర్ అధ్యక్షత్వంలో మెగా ఇంపాక్ట్ మోటివేషనల్ వర్క్‌షాప్ జాబ్ మేళా








**హైదరాబాద్ ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 హెచ్ పరిధిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చేంజ్ మేకర్స్ ఆధ్వర్యంలో, ఇంపాక్ట్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ప్రత్యేక మార్గదర్శకత్వంలో మెగా ఇంపాక్ట్ మోటివేషనల్ పర్సనాలిటీ డెవలప్మెంట్ వర్క్‌షాప్ మరియు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ మూడు రోజుల మహా కార్యక్రమం 2026 ఫిబ్రవరి 20 నుండి 22 వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి హరిహర కళాభవన్ లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగులు, నిరుద్యోగ యువత, నిపుణులు, వ్యాపారవేత్తలు మరియు ఉద్యోగార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో 50కు పైగా ప్రఖ్యాత సంస్థలు పాల్గొని వివిధ రంగాలలో ఉద్యోగావకాశాలు మరియు పరిశ్రమల పరిజ్ఞానాన్ని అందించనున్నాయి. కార్యక్రమంలో 30 మంది ప్రముఖ వక్తలు పాల్గొని ప్రేరణాత్మక ప్రసంగాలు, కెరీర్ మార్గదర్శక శిబిరాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉపాధి అవకాశాలను విస్తరించి, స్థిరమైన వృత్తి అభివృద్ధి దిశగా దారితీయడం ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా గవర్నర్ లయన్ గంపా నాగేశ్వరరావు, మల్టిపుల్ వైస్ చైర్‌పర్సన్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి, వైస్ గవర్నర్లు లయన్ అశోక్ కుమార్ స్వైన్, లయన్ డి. లింగా రెడ్డి తదితర లయన్స్ ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.


## ఉద్యమకారుడు బత్తుల సోమయ్యను ప్రభుత్వం ఆదుకోవాలి

- పరిస్థితి విషమంగా ఉన్న సోమయ్యకు ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- తెలంగాణ ఉద్యమకారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ అభినందనీయం
- మలిదశ ఉద్యమకారులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, షేక్ కృష్ణ బాబు



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రమాదంలో గాయపడి వెన్నుపూసకు శస్త్ర చికిత్స జరిగి పరిస్థితి విషమంగా ఉన్న మలిదశ ఉద్యమకారుడు బత్తుల సోమయ్యకు ప్రభుత్వం పది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని మలిదశ ఉద్యమకారులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, షేక్ కృష్ణబాబు లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం పోరాడిన సోమయ్య ప్రమాదంలో బలమైన గాయంతో వెన్నుపూసకు శస్త్ర చికిత్స జరిగి పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స పొందుతున్న ఉద్యమకారుడు సోమయ్యను శుక్రవారం మలిదశ ఉద్యమకారులు పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకోసం మేనిఫెస్టోలో పెట్టిన వాటిని అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం పెన్షన్, ఇంటి స్థలం లాంటి అనేక హామీలు ఇచ్చి ఉద్యమకారులను మోసం చేసిందని అన్నారు. అదేవిధంగా ఎట్టి పరిస్థితులలోనూ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సోమయ్యను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్యమకారుల ఇండ్ల స్థలాలు వచ్చే రాష్ట్ర బడ్జెట్ లో పెట్టి ఆదుకుంటామని ప్రకటించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మేనిఫెస్టోలో పెట్టిన మిగతా హామీలను కూడా అమలు చేయాలని కోరారు. బత్తుల సోమయ్యను పరామర్శించిన వారిలో కొమ్ము లక్ష్మీ, కొమ్ము నరేందర్, షేక్ కోదాఫిర్, మౌనిక, లక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట శాసన సభసభ్యులు

**నెక్కొండ ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన దీక్షకుంట్ల గ్రామ గౌడ కులస్థుల ఆరాధ్య దైవం కంటమహేశ్వర స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు గౌడ కులస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనతో పాటు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు చల్లా పాపిరెడ్డి,ఇండ్ల రవి, పత్తిపాక సర్పంచ్ లావుడ్య సామ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామారపు కొంగర దినేష్ గ్రామస్థులు గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో వ్యర్థ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

- ఎస్ఆర్ యూఎన్ఎస్ఎస్ యూనిట్








**హన్మకొండ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్) యూనిట్, ఎస్సార్ యూనివర్సిటీ (ఎస్ ఆర్ యూ) ఆధ్వర్యంలో శుక్రవారం హసన్ పర్తి లో వ్యర్థ నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు సరైన చెత్త పారవేయడం, తడి మరియు పొడి వ్యర్థాల వేరు చేయడం, పునర్వినియోగం (రిసైక్లింగ్) విధా నాలు, మరియు పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణం కాపాడుకోవడం గురించి అవగాహన కల్పించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం, ప్రదర్శనలు ఇవ్వడం, గ్రామస్థులతో చర్చలు నిర్వహించడం ద్వారా చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వ్యర్థ నిర్వహణకు సంబంధించిన క్రింది ఉదాహరణలను వివరించారు:ఇంటి స్థాయిలో జీవ అవక్షేయ (బయోడిగ్రేడబుల్) మరియు అజీవ అవక్షేయ (నాన్-బయోడిగ్రేడబుల్) వ్యర్థాలను వేరు చేయడంవంటింటి వ్యర్థాలతో కంపోస్ట్ తయారు చేయడంప్లాస్టిక్, కాగితం, లోహ పదార్థాలను పునర్వినియోగం చేయడంఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం.హసన్ పర్తి ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, వ్యర్థ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆసక్తి వ్యక్తం చేశారు. గ్రామస్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను అభినందిస్తూ, తమ ప్రాంతంలో పరి శుభ్రతను కాపాడేందుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం సమాజ భాగస్వామ్యం ద్వారా స్థిరమైన వ్యర్థ నిర్వహణ సాధించవచ్చని మరియు కాలుష్య రహిత వాతావరణం ఏర్పడు తుందని తెలియజేసింది. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా..కె. రవీందర్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. విద్యార్థులు సమాజ సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.

## సర్టిఫికెట్స్ జారీలో జాప్యం చేయొద్దు: జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి




**హన్మకొండ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తహసీల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్స్ జారీ చేయడంలో జాప్యం చేయొద్దని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వేలేరు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్స్ పెండింగ్, భూభారతి, తదితర వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ సర్టిఫికెట్స్ త్వరతగతిన జారీ చేయాలని, జాప్యం చేయకూడదని అన్నారు. భూభారతి, సాదాబైనామా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మొదలైన సర్టిఫికెట్ ల స్టేటస్ లను తహసీల్దార్ కోమినినీ అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (వేలేరు) ను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్, వారికి అందించే భోజనం మెను ప్రకారం ఉంటుందా లేదా తెలుసుకొని ఆహార నాణ్యత ను పాటించాలని తెలియ జేశారు అలాగే స్టాక్ రిజిస్టర్, కంప్లైంట్ బాక్స్ లను చెక్ చేశారు. కిచెన్ పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు. అదే విధంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ (వేలేరు) ను ఆకస్మిక తనిఖీ చేసి ఉద్యోగులు సమయ పాలన పాటించాలని, వైద్య సేవలకు వస్తున్న రోగుల పట్ల అంకిత భావం కలిగి ఉండి సేవ చేయాలని చెప్పారు. ల్యాబ్, ఆపరేషన్ థియేటర్ మెడిసిన్ రూమ్ లని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు




**ఏన్కూర్ ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని హిమామ్ నగర్ గ్రామ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శుక్రవారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలోని బంజారా సమాజం ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను వైరా శాసనసభ్యులు మాలోతు రాశీదాస్ నాయక్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఈ జన్మదిన వేడుక గిరిజన ఇలవేల్పుఅని,సమాజంలో మూఢనమ్మకాలు, అపోహలను తొలగించి, ధార్మిక విలువలు ప్రచారం చేశారు. బంజారా సంస్కృతి, హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేసిన మహానుభావుడు అని కొనియాడారు.. కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి,అధికారులు,ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్, సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు భుక్య బాబులాల్ నాయక్,వివిధ గ్రామాలగిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గుండెపై సాగుతున్న కాలువ..

## ఇది అభివృద్ధా? విధ్వంసమా?

జలం జీవనాధారండ కానీ అదే జలం ఒక ప్రాంతానికి వరమై, మరో ప్రాంతానికి శాపంగా మారితే అది అభివృద్ధి కాదు, 'జల దోపిడీ'. దశాబ్దాలుగా సాగునీటి చుక్క కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న మున్నేరు పరీవాహక ప్రాంత గార్ల, బయ్యారం, కారేపల్లి, కామేపల్లి, మహబూబాబాద్, కురవి, డోర్నకల్, రఘు నాధపాలెం, ఖమ్మం అర్బన్ మండలాల గిరిజన, పేద రైతాంగం నెత్తిన 'మున్నేరు-పాలేరు లింక్ కెనాల్' రూపంలో ప్రభుత్వం ఇప్పుడు పిడుగు వేసింది. ఇది కేవలం కాలువల అనుసంధానం కాదు, ఒక సామాజిక వర్గపు ఆశలను, రాజ్యాంగం కల్పించిన హక్కులను సమాధి చేసే కుట్ర. "మున్నేరు మల్లింపు - గిరిజనులకు ఉరితాడు" గా మారనుంది. **రాజ్యాంగ రక్షణల ఉల్లంఘన: పెసా చట్టానికి ఉరితాడు** భారత రాజ్యాంగంలోని 5వ, షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు కవచం లాంటిది. పెసా (గ్రాజుూూా) చట్టం 1996 ప్రకారం గిరిజన గ్రామాల్లో ఏ చిన్న మార్పు జరగాలన్నా ' పెసా గ్రామ సభ' ఆమోదం తప్పనిసరి. కానీ, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి, ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, చీకటి జీవోల ద్వారా 'మున్నేరు-పాలేరు లింక్ కెనాల్' (జీవో నంబర్ 98) నిర్మాణం కోసం 162 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం, గిరిజన సార్వ భౌమాధికారంపై దాడి చేయడమే. భూమిపై హక్కును కాల రాస్తూ, గిరిజనులను వారి సొంత గడ్డపైనే పరాయి వారిని చేసే ఈ చర్య చట్టరీత్యా చెల్లదు.

"ప్రజాభిప్రాయం లేని ప్రాజెక్టు - పాలకుల అహంకారానికి నిదర్శనం!" పాలకుల వంచనకు పరాకాష్ట మున్నేరు జలాల మల్లింపు. నేల తల్లి సాక్షిగా.. నిరుపేద గిరిజన రైతు కడుపు కొట్టడానికే చట్టం చుట్టమై.. జీవో బందీగా.. ఖమ్మం కేంద్రంగా మున్నేరు జలాల మల్లింపు కుట్ర జరుగుతుంది. **ప్రాజెక్టుల పేరిట జల వివక్ష** మున్నేరు నది ఈ ప్రాంత ప్రజల జీవన రేఖ. గత 60 ఏళ్లుగా మున్నేరు ప్రాజెక్టును పూర్తి చేసి 60 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పాలకులు ఇచ్చిన వాగ్దానాలన్నీ నీటి మూటలే అయ్యాయి. ఎగువన ఉన్న (ఖజూర్తీమ్ఖువి) ప్రజల దాహాన్ని, సాగు నీటి అవసరాలను తీర్చకుండా, దిగువకు మల్లించడం అంతర్జాతీయ జల సూత్రాలకు పూర్తి విరుద్ధం. ఇప్పటికే నాగార్జునా సాగర్ జలాలతో సమృద్ధిగా ఉన్న పాలేరుకు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి నీళ్ళను కేటాయించారు. అయినప్పటికీ మున్నేరు నీటిని తరలించడం వెనుక ఉన్న 'అదృశ్య రాజకీయ హస్తం' ఎవరి ప్రయోజనాల కోసం? అన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది. చెమట చిందించిన నేల.. శిథిలమవుతున్న బతుకు మున్నేరు ప్రాంత రైతు కూలీలది. లింక్ కెనాల్ నిర్మాణం కోసం సుమారు 9.5 కిలోమీటర్ల పొడవునా తవ్వే కాలువ గార్ల మండలంలోని దాదాపు 400 ఎకరాల సారవంతమైన భూములను మింగేస్తోంది. త్యాగం ఎవరిది? బోగం ఎవరిది? భూమిని కోల్పోతున్నది అత్యంత నిరుపేద, సన్నకారు గిరిజన రైతులు. తరతరాలుగా నమ్ముకున్న నేల తల్లిని కాదని, గుప్పెడు పరిహారం కోసం గిరిజనులు ఇల్లు, వాకిలి వదులుకోవాల్సి రావడం సామాజిక విధ్వంసం కాదా? సామాజిక ప్రభావ అంచనా (ూxూ) లేకుండానే పనులు మొదలుపెట్టడం పాలకుల అహంకారానికి నిదర్శనం. నిర్వాసితుల గోస పట్టని పాలకుల విధానం ఆమోదయోగ్యం కాదు. "మా భూమి - మా నీరు.. మాపై ఎందుకు ఈ కక్షపూరిత తీరు?" గిరిజన గుండెపై సాగుతున్న కాలువ.. ఇది అభివృద్ధా? విధ్వంసమా? అని మున్నేరు పరీవాహక ప్రాంత మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులతో కలసి "మున్నేరు జల సాధన కమిటీ" ఏర్పాటు చేసుకొని నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు చేస్తూ లింక్ కెనాల్ కు వ్యతిరేకంగా బాధిత గిరిజన రైతులను, స్థానిక ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తున్నారు. నది మాది.. నీరు మాది.. మల్లింపు అధికారం మీకెక్కడిది? అని "మున్నేరు ముసుగులో జరుగుతున్న జల దోపిడీ"ని ప్రశ్నిస్తున్నారు. "నదిని నమ్ముకున్నోడిని నట్టేట ముంచుతారా? జల దోపిడీని అడ్డుకుంటాం!" ఇంచు భూమి వదులుకోము - చుక్క నీరు పోనియ్యము, భూమే మా ప్రాణం నీరే మా జీవనాధారం అంటూ అక్కడి ప్రజలు, రైతు-కూలీలు నినదిస్తున్నారు. **మున్నేరు ప్రాజెక్టే.. సుస్థిర అభివృద్ధికి మార్గం..** ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, వివాదాస్పదమైన లింక్ కెనాల్‌ను పక్కన పెట్టి, 2009లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతిపాదించిన మున్నేరు రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలి. అది మాత్రమే ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తుంది. నీటిని మల్లించి అడవి బిడ్డల గొంతు కోయడం కంటే, వారికి దక్కాల్సిన వాటాను వారికి అందించి సామాజిక న్యాయాన్ని కాపాడాలి. అభివృద్ధి అంటే కాంక్రీట్ కట్టడాలు కాదు, అణగారిన వర్గాల కళ్లలో ఆనందం. మున్నేరు జలాల మల్లింపు నిర్ణయం అటవీ బిడ్డల మనుగడపై గొడ్డలి పెట్టు. పాలకులు తక్షణమే స్పందించి ఈ వినాశకర నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, మున్నేరు తీరం మరో పోరాటానికి వేదిక కావడం ఖాయం.

పాలకుల వివక్షా పూరిత విధానాలు మున్నేరు తీరాన జల యుద్ధానికి దారితీస్తుంది. చట్టబద్ధమైన హక్కుల కోసం, తరతరాల వారసత్వం కోసం గిరిజన రైతాంగం చేస్తున్న ఈ పోరాటం ధర్మబద్ధమైనది. "తరతరాల మున్నేరు.. మా కన్నీరు కాకూడదు. మా పచ్చని పొలాలు.. పాలకుల పంతానికి బలి కాకూడదు. "పెసా (గ్రాజుూూా) చట్టం అమలు చేయాలి - గిరిజన హక్కులు కాపాడాలి!" " జల దోపిడీ విధానాలతో నదిని నమ్ముకున్నోడిని నట్టేట ముంచుతారా? "గ్రామ సభే సుప్రీం - రాజ్యాంగ ఉల్లంఘన ఆపాలి!" న్యాయం గెలవాలి.. గిరిజనం నిలవాలి! రాజ్యాంగం రక్షించబడాలి.



విశ్వ జంపాల, న్యాయవాది రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేదిక మొబైల్ నం.7793968907

# ఏపీకి నీళ్లు వదిలేందుకే దేవాదుల మోటార్లు బంద్ పెట్టారా?

- గోదావరిలో ప్రవాహం ఉన్నా ఎందుకు లిఫ్ట్ వేయడం లేదు?
- వరంగల్ జిల్లా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష?
- కృష్ణా, గోదావరి నీళ్లను గురువు చంద్రబాబుకు ధారాదత్తం చేస్తున్నావా?
- బిఆర్ఎస్ డిప్యూటీ లీడర్, మాజీమంత్రి హరీష్ రావు

**హన్మకొండ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అప్పుడైనా, ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల పాలిట శాపమే అని బి ఆర్ ఎస్ డిప్యూటీ లీడర్, మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. హసన్ పర్తి మండలం పరిధిలోని దేవాదుల పంపు హౌజ్ పనులను శుక్రవారం పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఏపీకి నీళ్లు వదిలేందుకే దేవాదుల మోటార్లు బంద్ పెట్టారా? అని అన్నారు. గోదావరి లో ప్రవాహం ఉన్నా ఎందుకు లిఫ్ట్ వాడడం లేదని ప్రశ్నించారు. బడ్జెట్ లో చెప్పిన 12లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం ఏమైంది? అన్నారు. రెండున్నరేండ్ల పాలనలో తట్టెడు మట్టి తీసింది లేదన్నారు.లీకులు తప్ప, రైతు భరోసా ఇవ్వడం లేదు? అన్నారు. యాసంగికి బోనస్ ఇస్తారా ఇవ్వరా? సమాధానం చెప్పలేదు అన్నారు. తక్షణమే అన్ని దేవాదుల మోటార్లు నడపాలని డిమాండ్ చేశారు. మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.ఒక వైపు గోదావరిలో కావాల్సినంత నీళ్ల ప్రవాహం ఉందన్నారు. ఈరోజు కూడా సమ్మక్క సాగర్ దగ్గర 16వేల క్యూసెక్కుల నీళ్ళు పోతున్నాయన్నారు.నదిలో నీళ్లు ఉన్నాయి, రైతాంగానికి నీళ్లు అవసరం ఉన్నాయి కానీ దేవన్నపేట పంపు హౌజ్ లో మూడు మోటార్లు ఆఫ్ చేసి పెట్టారన్నారు. గత సంవత్సరంలో ఈ పంపులు ఆన్ చేయకపోవడం వల్ల 60వేల ఎకరాల్లో పంట ఎండిపోయిందన్నారు.గత పది రోజుల నుంచి మోటార్లు ఆగి, నీటి లిఫ్టు ఆగిపోయిందన్నారు.జనగాం, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్ నీళ్ళు లేవు.నీళ్లు లేవు అని అన్నారు. గండిరామారం లిఫ్టులు ఆగిపోయాయి.ఇక్కడేమో మోటార్లు నడపడం లేదన్నారు.దేవన్నపేట పంపు హౌజ్ కు వస్తే రిపేర్ ఉంది, సాఫ్ట్ వేర్ ప్రాబ్లం అని చెబుతున్నారన్నారు.వరల్డ్ లార్జెస్ట్ టన్నెల్ ఇది. రామప్ప నుంచి ఉనికి చెర్ల వరకు 49.5 కిలోమీటర్ల టన్నెల్ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి టన్నెల్ పూర్తి చేశమన్నారు.ఈ పంప్ హౌజ్ ప్రపంచం లోనే లోతైన పంపు హౌజ్ 155 మీటర్ల లోతులో ఉందన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల దేవాదుల నీళ్లు అందక వరంగల్ జిల్లా రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నదన్నారు.ఆరోజైనా, ఈరోజైనా రైతులకు అన్యాయం చేసింది కాంగ్రెస్, దేవాదుల ప్రాజెక్టును పట్టించు కోలేదన్నారు. రెండున్నరేండ్లు గా అంగుళం కూడా ముందుకు పోలేదన్నారు.కేసీఆర్ దేవాదులను అద్భుతంగా తీర్చి దిద్దారన్నారు. కాంగ్రెస్, టీడీపీలు నది మీద బ్యారేజీ లేకుండా నదీ ప్రవాహంలోనే నీళ్లు తీసుకుంటాం అంటే వంద రోజులు కూడా నీళ్లు అందని పరిస్థితి అన్నారు. కేసీఆర్ సమ్మక్క బ్యారేజీ కట్టి 365 రోజులు నీళ్లు తీసుకునే విధంగా రూప కల్పన చేసారన్నారు.ఆనాడు 25టిఎంసీలు మాత్రమే దేవాదులకు కేటాయింపులు ఉంటే కేసీఆర్ 60టీఎంసీలకు పెంచి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా ప్రణాళికలు చేసారన్నారు.సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్, టిడిపీలు కలిసి దేవాదుల కింద ఇచ్చిన ఆయకట్టు కేవలం 47వేల ఎకరాలు ఉంటే బిఆర్ఎస్ ఆ ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచినందన్నారు. రెండున్నరేండ్లలో ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదన్నారు.ఉన్న మోటార్లు నడపడం చేతనవుతలేదు పోయిన ఏడాది భీం ఘన్ పూర్ వద్ద మోటార్లు ఆన్ చేయలేదన్నారు.8 కోట్లు మెయింటనెన్స్ డబ్బులు కాంట్రాక్టర్లకు ఇవ్వలేదు మోటార్లు ఆన్ చేయలేదని విమర్శించారు.ఈ జిల్లా మంత్రులు, కాంగ్రెస్ నాయకులు నిర్లక్ష్యంబిఆర్ఎస్ పోరాటం చేస్తే 50రోజుల తర్వాత 8కోట్లు ఇచ్చి మోటార్లు ఆన్ చేసారన్నారు.అప్పటికే 7,8 వందల కోట్ల పంట నష్టం జరిగిందన్నారు.ఇప్పటి పరిస్థితికి మీడియానే సాక్ష్యం అని అన్నారు.ఒకవైపు పంట సాగు అవుతున్నది మరోవైపు ఇక్కడ మూడు మోటార్లు బంద్ చేసి ఉన్నాయన్నారు.గతంలో మంత్రులు వచ్చి ఇక్కడే ఉంటం ఇక్కడే పంటం అని స్విచ్చులు ఒత్తి





పోయారు మోటార్లు ఆన్ కాలేదు ఈ ఏడాది అయినా ఇస్తరు అంటే ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉందన్నారు. కట్టింది లేదు, కొత్తగా తవ్వింది లేదు, ఉన్న మోటార్లు నడపక వరంగల్ జిల్లా రైతాంగం నోళ్లు కొడుతున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.సమ్మక్క బ్యారేజీ కట్టింది మేం, ఫేజ్ 1, ఫేజ్ 2 పూర్తి చేసింది మేం, ఫేజ్ 3లో లాంగెస్ట్ టన్నెల్ కట్టినం అని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో 7300 కోట్లు ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేసాం80శాతం పైగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసాం అని అన్నారు. రెండున్నరేండ్లలో రెండు వందల కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. మే 2024 నాడు మంత్రులు జిల్లాకు వచ్చి 2026 మార్చికల్లా దేవాదుల పూర్తి చేస్తం అన్నరు, ఇప్పుడు 2026 ఫిబ్రవరి వచ్చింది. కనీసం పది పైసల పని కూడా కాలేదన్నారు. జిల్లా ఎమ్మెల్యే నిద్ర పోతున్నడా ఎప్పుడు వచ్చే దేవాదుల నీళ్లు ఇప్పుడు ఎందుకు రావు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రైతుల పట్ల చిన్న చూపు చూస్తున్నది.గతేడాది మెయింటనెన్స్ డబ్బులు ఇవ్వకుండా మోసం, ఇప్పుడు ఉన్న మోటార్లు నడపకుండా మోసం చేస్తున్నారన్నారు.దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి నత్తనడకన సాగుతున్నది. పంపులు బంద్ పెట్టి మూలకు పడ్డదన్నారు. తొమ్మిదిన్న రేండ్లలో 48లక్షల ఎకరాలకు ఆయకట్టు, 17లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు, 31లక్షల ఎకరాల స్థిరీకరణ చేసినం అని అన్నారు.రైతు బంధు ఎగ్గొట్టారు, కరెంట్ కోతలు వచ్చినయి, యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే దుస్థితి వచ్చిందన్నారు.అసెంబ్లీలో మాట్లాడుతూ ఉత్తం కుమార్ రెడ్డి మొదటి ఏడాదిలో ఆరు లక్షలు, రెండో ఏడాదిలో ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం అన్నారన్నారు. మొత్తం 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారా? మంత్రి సమాధానం చెప్పాలెదన్నారు.తెలంగాణ హక్కులు కాపాడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు.రేవంతు రెడ్డి గోదావరి నీళ్లను చంద్రబాబుకు గురు దక్షిణగా వదులుతున్నడని ఆరోపించారు. మేడిగడ్డ నీళ్లు ఎత్తడం లేదు, దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడం లేదు, సీతమ్మ సాగర్ పూర్తి కాకుండా అక్కడా వదిలేస్తున్నడని అన్నారు. గోదావరి నదిలో తెలంగాణ హక్కులు కాపాడంలో రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యిందన్నారు.కృష్ణా, గోదావరిలో మన నీటిని వినియోగించడంలో, ఏపీ జల దోపిడిని అడ్డుకోవడంలో కాంగ్రెస్ ఫెయిల్ అన్నారు.రైతు బంధు విషయంలో రోజుకో మాట సంక్రాంతికి అన్నరు, ఎన్నికలు అయిపోయాక అన్నరు, 17 తేదీ అన్నరు. ఈరోజు 20వ తేదీ ఎప్పుడు ఇస్తావు రైతు బంధు? అని ప్రశ్నించారు.20వేల కోట్ల బకాయిలు బడా కాంట్రాక్టర్లకు ఇస్తవు గానీ, బక్కచిక్కిన రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వవాగత యాసంగి బోనస్ చేసినవు, ఈసారి ఇస్తవా ఇయ్యవా ప్రకటించాలని డిమాండ్ చేశారు .?ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే లు ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరురి రమేష్ ఇతర నేతలు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుమీర్ చందు జైన్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

**డోర్నకల్, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సుమీర్ చందు జైన్ దంపతుల 40వ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని దంపతులను అభినందించారు.ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, కుటుంబ బంధాలు సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. సుమీర్ జైన్ దంపతులు ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు కలిసి జీవించాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు



## ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి



**చిట్వేలి ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** -ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ కోరారు. శుక్రవారం చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు డాక్టర్ సల్మా ఆదేశాల మేరకు కంప సముద్రం కందులవారి పల్లి పంచాయతీ బాలాజీ నగర్ నందు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు,బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్రామంలో తిరిగి నీరు నిలువ ఉన్నచోట మందులను పిచికారి చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఇంటి సమీపంలోని తొట్టెలు, కాలువలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. తొట్టెలను కడిగి పూర్తిగా ఆరిన తరువాత నీరు నింపుకోవాలని సూచించారు.అలా చేయడం వలన లార్వా చనిపోయి నీటిని వాడుకున్న వారికి ఆరోగ్య సమస్యలు రావని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ధనలక్ష్మి, ఎంఎల్హెచ్పి శిరీష,ఏఎన్ఎం మహేశ్వరి ఆశా కార్యకర్త లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా తెలంగాణలో నూతన పార్టీ ఆవిర్భవించనుందా?

**● తెలంగాణ ఉద్యమకారుల, మెజార్టీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రధాన పార్టీలు వెనకబడ్డాయా? ● ఉద్యమకారుల సంక్షేమశీ సామాన్య ప్రజల అభివృద్ధి, సామాజిక తెలంగాణ లక్ష్యంగా కొత్త పార్టీ? ● పెండ్యాల సుమన్ తెలంగాణ రాజకీయ విశ్లేషకులు**



హన్మకొండ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :ఇటీవల కాలంలో తెలంగాణ లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు నేపథ్యాలను పరిశీలిస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలపై ఉద్యమించడానికి వచ్చే ఉగాది రోజున తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు నూతన రాజకీయ పార్టీ నిర్మాణం కాబోతుందని ప్రచారం జరుగుతుంది, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఇప్పుడున్న రాజకీయ పార్టీలు పనిచేయడం లేదనే రాజకీయ అభిప్రాయం తెలంగాణ ప్రజల్లో ఉంది, ఈ రాజకీయ నేపథ్యంలో కవిత నూతన పార్టీని ప్రకటించ బోతుంది, కవిత రాజకీయ సమీకరణ ఏ విధంగా ఉన్నా దీనికి భిన్నంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు దగ్గరగా అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే మార్గంగా ఒక నూతన రాజకీయ పార్టీ ఉగాది రోజున ఏర్పడబోతుందనే మాట మాత్రం నిజం, ఉగాది రోజున ఏర్పడబోయే నూతన రాజకీయ పార్టీ ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సూచనలను పరిగణనకు తీసుకొని ఒక రాజకీయ విధి విధానాలు ఏర్పాటు చేసుకొని ముందుకు రాబోతుందని ప్రచారం జరుగుతుంది, తెలంగాణ లోని జిల్లాలతో పాటు గ్రామాల్లో ఉన్న రాజకీయ నాయకుల అభిప్రాయాలు, రైతుల భిన్న వర్గాల అభిప్రాయాలను కూడా తీసుకున్నట్టు తెలుస్తుంది, రాజకీయ పార్టీ పని తీరు గురించి నూతన పార్టీ ప్రకటించబోయే నాయకులు తెలుసుకున్నట్లు తెలుస్తుంది, అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కార మార్గంగా పార్టీ ముసాయిదా ఉండ బోతుందని ప్రచారం జరుగుతుంది,తెలంగాణలోని సామజిక ఉద్యమకారులు, మేధావులు ఏకం కానునట్లు సమాచారం తెలంగాణలో ఇప్పుడున్న రాజకీయ పార్టీలకు భిన్నంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు కొలమానంగా ఈ పార్టీ ఉండబోతుందని చర్చ నడుస్తోంది, ఇదే నిజమైతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ లో రాజకీయ వేడి బలంగా ఉంటుంది, ఏది ఏమైనా:? తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేసే పార్టీలకే ప్రజలు పట్టం కట్టే అవకాశం ఉంది.

# పోటాషియం లోపం తీవ్రతరమైతే ప్రాణాంతకం

**- యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలకపేట ప్రముఖ న్యూరో ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్**

**- సకాలంలో చికిత్సతో కోమా నుంచి మహిళకు ప్రాణదానం**

**- మలకపేట యశోదా ఆసుపత్రిలో అత్యాధునిక చికిత్సతో కోలుకున్న ప్రియాంక**




ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్): శరీరంలో పోటాషియం లోపం తీవ్రతరమైతే ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయని, దానితో పాటు కిడ్నీ సమస్యలు కలిసివస్తే నరాల బలహీనత, పక్షవాతం, కోమా వరకు వెళ్లే ప్రమాదం ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలకపేట ప్రముఖ న్యూరో ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతానికి చెందిన మరముల్ల ప్రియాంక (33) శరీరంలో పోటాషియం స్థాయిలు ప్రమాదకరంగా తగ్గిపోవడంతో వాంతులు, విరేచనాలు, తీవ్రమైన కండర బలహీనత, పక్షవాతం లక్షణాలతో పాటు కోమా స్థితికి చేరిందన్నారు. అత్యవసర పరిస్థితిలో ఆమెను మలకపేట యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేర్పించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో చేరిన వెంటనే సమగ్ర రక్తపరీక్షలు, బయోకెమికల్ మూల్యాంకనం, బహుళ విభాగాల వైద్యుల పరిశీలన అనంతరం తీవ్రమైన హైపోకలేమియా (పోటాషియం లోపం) గా నిర్ధారణ చేశామన్నారు. ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలు, ఆటోఇమ్యూన్ సంబంధిత మెటబాలిక్ వ్యాధులు సకాలంలో గుర్తించకపోతే ప్రాణాపాయానికి దారి తీస్తాయని తెలిపారు. ఈ కేసులో హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్, మూత్రపిండ సంబంధిత సమస్యలు, ఆటోఇమ్యూన్ రుగ్మతలు కలిసి రావడంతో పరిస్థితి క్లిష్టంగా మారిందన్నారు. రోగిని అత్యంత జాగ్రత్తగా క్రిటికల్ కేర్ విభాగంలో ఉంచి, నియంత్రిత విధానంలో పోటాషియం స్థాయిలను సరిచేయడం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నిరంతరం పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. న్యూరాలజీ, నెఫ్రాలజీ, రుమటాలజీ, క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్ విభాగాల వైద్యుల సమన్వయంతో చికిత్స అందించామని తెలిపారు. చికిత్స ఫలితంగా క్రమంగా రోగిలో కండర బలం మెరుగుపడి, పోటాషియం స్థాయిలు సాధారణ స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన మాలక్ పేట్ యశోద హాస్పిటల్ వైద్య బృందం ప్రియాంకాను ప్రాణాపాయ స్థితి నుండి కేవలం 4, 5 రోజులలో సాధారణ వ్యక్తిగా నిలబెట్టగలిగామన్నారు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకుని స్థిర స్థితిలో డిశ్చార్జ్ అయ్యిందని, ఔషధాలు, ఆహార నియమాలు, క్రమమైన ఫాలోఅప్ సూచనలు ఇచ్చామని తెలిపారు. ఈ ఘటన యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలకపేటలో అందుబాటులో ఉన్న అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులు, 24 గంటల క్రిటికల్ కేర్ సేవల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందని డాక్టర్ భరత్ కుమార్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పేషెంట్ ప్రియాంక భర్త రాంబాబు పాల్గొన్నారు.

# ఎ.ఐ. దీటుగా ఏకాగ్రతకు ప్రతీకగా కేయూలో శతావధానం

**ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో "శతావధాన" మహోత్సవం**

**రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మందికి పైగా ప్రశ్నికులు**




ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయం వేదిక గా ఎ.ఐ. యుగం లోను ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సాహిత్య పాండిత్యాలకు ప్రతీకగా నిలిచే అవధాన ప్రక్రియకు కాకతీయ విశ్వవిద్యాలయం వేదిక కానుందని పాలక మండలి సభ్యులు, తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డా. చిర్ర రాజు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం మరియు వరంగల్ కాకతీయ పద్య కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో, విశ్వ విద్యాలయ స్వర్ణోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో "శతావధానం" మహోత్సవం ఘనంగా నిర్వహించ బడనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 22 (ఆదివారం)న జరిగే ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ విశిష్ట అతిథిగా, వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పాల్గొంటారని గౌరవ అతిథులుగా శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి, హనంకొండ శాసన సభ్యులు నాయని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహోత్సవంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మందికి పైగా ప్రశ్నికులు పాల్గొననున్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. అవధాన విద్యా వికాస్ పరిషత్ అధ్యక్షులు మరుమముల దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ, మూడు రోజుల కార్యక్రమ వేదికకు "బమ్మెర పోతన ప్రాంగణం" అని నామకరణం చేసినట్లు తెలిపారు. అలాగే అవధాన సభల వేదికలకు ప్రాంతీయ పాండిత్య ప్రముఖులు, కవుల పేర్లతో "పాల్కురికి సోమనాథ వేదిక", "కోవెల సుప్రసన్న వేదిక", "ఇంద్రపు కిషన్ రావు వేదిక", "చిలకమర్రి రామానుజా చార్యుల వేదిక" గా పేర్లు నిర్ణయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఆన్-డ్యూటీ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అవధాన ప్రియుడు చేపురి శ్రీరామ్ మాట్లాడుతూ, విద్యార్థులు రేపటి అవధానులుగా తీర్చి దిద్దుకోవడానికి ఈ వేదిక ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కాకతీయ సామ్రాజ్యంలో అవధాన ప్రక్రియ పాండిత్యానికి ప్రధాన చిహ్నంగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. విభాగాధిపతి డా. మామిడి లింగయ్య విశ్వవిద్యాలయ విద్యార్థులంతా ఈ మహోత్సవంలో పాల్గొని సాహిత్య పరంపరను కొనసాగించాలని కోరారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ప్రముఖులు గిరిజా మనోహర్ బాబు, గట్టు మహేష్ బాబు, ఆచార్య మామిడాల ఇస్తారి, నరుమంచి అనంత కృష్ణ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో విభాగ అధ్యాపకులు డా. కర్రే సదాశివ, అక్కేర కరుణా సాగర్, జీడికంటి శ్రీనివాస మూర్తి, వెలుగు ప్రభాకర్, గొట్టి ముక్కుల గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి**

**- ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి నియామక ప్రతాలను అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**








ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్) : విధుల పట్ల నిబద్ధతతో ఉంటూ, ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ నియమాక ప్రతాలను అందజేశారు. ముందుగా జిల్లా రెవెన్యూ శాఖలో విధులను నిర్వహిస్తున్న 15 మంది నాలుగో తరగతి, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్ కేటగిరీ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించిన సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టిఆర్ఇఎస్ఎ) ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది విషయ పరిజ్ఞానాన్ని, విధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, డ్రాఫ్టింగ్, కంప్యూటర్ వినియోగంపై పట్టు సాధించాలని సూచించారు. నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరుచుకొని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు త్వరితగతిన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజా సేవలో ముందుండాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా అభినందించి, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. "కష్టానికి తగిన ప్రతిఫలం లభించినప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిది" అన్నారు. ఒకేసారి 15 మందికి పదోన్నతులు లభించడంతో జిల్లా రెవెన్యూ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కలెక్టరేట్ యూనిట్ సభ్యులు మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ సమిష్టి బాధ్యత



**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్**

హన్మకొండ,ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ బాలల హక్కుల పరి రక్షణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో, నిరంతర కృషి చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ బృందం శుక్రవారం హనుమకొండకు చేరుకుని, మూడు బృందాలుగా విభజించి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో బాలల సంక్షేమం, రక్షణ చర్యల అమలు తీరును పరిశీలించింది. హనుమకొండ శ్రీనివాసనగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, టేక్ హోమ్ రేషన్ పొందుతున్న పిల్లలు మరియు ప్రీ-స్కూల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రీ-స్కూల్ కార్యకలాపాలను పరిశీలించి, పిల్లలతో ముచ్చటించారు. అక్షయ పాత్ర పథకం ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మల్లికాంబ మనో వికాస కేంద్రం (బౌద్ధిక వికలాంగుల సంరక్షణ




కేంద్రం)ను సందర్శించి మేధో వికలాంగత కలిగిన బాల బాలికల సంరక్షణ, పునరావాసం, ప్రత్యేక విద్యా విధానాల అమలు తీరును పరిశీలించారు. ప్రత్యేక విద్యాబోధకులు, థెరపిస్టులు అందిస్తున్న సేవలను సమీక్షించి, వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళికలు, థెరపీ సెషన్లు, జీవన నైపుణ్యాల శిక్షణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, వైద్య పర్యవేక్షణ, భద్రతా ప్రమాణాలు, రికార్డు నిర్వహణ విధానాలను పరిశీలించారు. పిల్లల సామర్థ్యాలను అభివృద్ధి పరచేందుకు సంస్థ చేస్తున్న కృషిని అభినందిస్తూ, వారి హక్కులు, గౌరవం, సమగ్ర అభివృద్ధి పరిరక్షణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. కంచరకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, అక్కడే ఉన్న జిల్లా విద్యాధికారి శ్రీ గిరిరాజు గౌడ్ తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. సమస్యలకు దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని యాక్టింగ్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు ప్రారంభించామని తెలిపారు. మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన ప్రధాన ఎజెండా కమిషన్ పర్యటించిందని అన్నారు. వందన గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు మరియు బాలల సంరక్షణ సంస్థల్లో సురక్షిత, బాలహిత, సమగ్ర వాతావరణం నెల కొల్పేందుకు కమిషన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సందర్శనలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్యతో కలిసి నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ గురించి, కాంప్రహెన్సివ్ లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్ (సిఎల్ఎంసి) సేవలను అడిగి తెలుసుకొన్నారుకాగా కమిషన్ సభ్యుల వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, డెమో అశోక్ రెడ్డి, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గన్నవరం విమానాశ్రయంలో జగన్ తో సినీ నటుడు బ్రహ్మానందం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం కలిశారు. విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో ఈ అరుదైన కలయిక చోటు చేసుకుంది. బెంగళూరుకు వెళ్లేందుకు జగన్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ఒక పని మీద గన్నవరం చేరుకున్న బ్రహ్మానందం ఎయిర్ పోర్టులోనే ఉన్నారు. ఇద్దరూ ఒకరికొకరు తారసపడ్డారు. ఈ సందర్భంగా ఇద్దరూ కుశల ప్రశ్నలు వేసుకున్నారు. బ్రహ్మానందం యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి జగన్ అడిగి తెలుసుకున్నారు. వీరి కలయికకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మానస వారణాసి అదృష్టం

వెండితెరపై హీరోయిన్ గా కనిపించాలంటే అందం ఒక్కటే వుంటే సరిపోదు .. అదృష్టం కూడా ఉండాలి. ఎందుకంటే ఎంతటి గ్లామర్ ఉన్నప్పటికీ .. టాలెంట్ ఉన్నప్పటికీ .. స్టార్ డమ్ దక్కడం అంత తేలికగా జరగదు. చాలామంది హీరోయిన్స్ తమ సినిమా హిట్ అయితే చాలు, తమ మార్కెట్ .. పారితోషికం పెరిగిపోతుందని అనుకుంటారు. కానీ సినిమా హిట్ అయినా ఒక్కోసారి ఆ క్రెడిట్ ఎవరి ఎకౌంటులోకో వెళ్లిపోతూ ఉంటుంది. అందుకే అంటారు అదృష్టం కూడా ఉండాలని. హీరోయిన్స్ ఒకప్పటి మాదిరిగా తెరపై ఎక్కువ కాలం పాటు రాజ్యం చేసే పరిస్థితి లేదు. అందువలన ప్రతి సినిమా వాళ్లకి చాలా విలువైనదిగానే కనిపిస్తూ ఉంటుంది. హిట్ అయిన సినిమాతో మరింత పాప్యులర్ కావాలనే కోరుకుంటూ ఉంటారు. అయితే ఒక్కోసారి మొదటి ప్రయత్నం నిరాశపరిచినా, రెండో ప్రయత్నంతో దశ తిరిగిపోతూ ఉంటుంది. అలాంటి అందాల నాయికల జాబితాలో తాజాగా మానస వారణాసి పేరు కూడా చేరిపోయింది. మానస వారణాసి తెలంగాణ అమ్మాయి. అనేక అందాల పోటీలలో బహుమతులు గెలుచుకున్న నాజూకు నాయిక. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తరువాత అంతా ఈ బ్యూటీని గురించే మాట్లాడుకుంటున్నారు. పొన్నాగి పూలతో పోతబోసినట్టు .. తామర రేకులతో రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరి పేరు ఇప్పుడు యూత్ జపించే మధురమైన మంత్రమైపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ లో గట్టిపోటీలేదు. ఇలాంటి సమయంలో ఎంట్రీ ఇవ్వడం ఈ భామకి కలిసొచ్చే విషయం. యంగ్ హీరోలంతా తమ ప్రాజెక్టుల కోసం ఇప్పుడు ఈ బ్యూటీని రికమెండ్ చేస్తున్నట్టుగా టాక్. సౌందర్యానికి సరైన అర్థంలా కనిపించే మానస వారణాసి, ముమ్మందు మరెన్ని మహిమలు చేస్తుందో చూడాలి.





## చెన్నై నగరాన్ని చాలా మిస్ అవుతున్నాను: ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను పుట్టి పెరిగిన చెన్నై నగరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు తన బాల్యం అక్కడే గడిచిందని, అప్పుడప్పుడు ఆ నగరాన్ని చాలా మిస్ అవుతుంటానని తెలిపారు. ఇటీవల హిట్టయిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందంతో ప్రభాస్ ముచ్చటించారు. ఈ సినిమాలో సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించారు. సినిమా కథలో ఎక్కువ భాగం చెన్నై నేపథ్యంలో సాగుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్.. "మీరు చెన్నై నుంచి ఇక్కడికి వచ్చారని విన్నాను. చెన్నై గురించి మీకేం గుర్తుంది?" అని ప్రభాస్‌ను అడిగారు. దీనికి ప్రభాస్ బదులిస్తూ, "నేను పుట్టింది అక్కడే. చెన్నైలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నాను. హైదరాబాద్ వచ్చాక తమిళం దాదాపు మర్చిపోయాను. కానీ, రాజు మాస్టర్, ప్రభు మాస్టర్ వంటి వారితో పాటు తెలుగు పరిశ్రమలో పనిచేసే చాలా మంది టెక్నీషియన్లు తమిళులే. వారితో మాట్లాడుతూ ఉండటం వల్ల నా తమిళం మళ్లీ మెరుగైంది. ఇప్పటికీ చెన్నై వెళ్లినప్పుడు డాన్ బాస్కో స్కూల్ ను చూస్తుంటాను. ఆ నగరం నాకెంతో ఇష్టం" అని తన జ్ఞాపకాలను పంచుకున్నారు.

'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై అజయ్ కుమార్ రాజు నిర్మించగా, యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న ఒక జంట కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది.

## 'కాక్ టెయిల్ 2'లో రష్మిక పాత్రపై వైరల్ న్యూస్



వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు.

బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మిక-కృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు. విభిన్న పాత్రలతో తన మల్టీటాలెంట్‌ను నిరూపించుకుంటున్న రష్మికకు, ఈ 'కాక్‌టెయిల్ 2' బాలీవుడ్‌లో మరో పెద్ద బ్రేక్ ఇస్తుందేమో చూడాలి.

## శ్రీ విజయ వారాహి చిత్రం ప్రారంభం



ఆర్యా హీరోగా పోలూ రు కృష్ణ దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. శ్రీ విజయ వారాహి మూవీస్ బ్యానర్ పై మురుకుంట్ల అరవింద్, విజయ భారతి నిర్మిస్తున్న ఈ కొత్త చిత్రం గురువారం పూజా కార్యక్రమాలతో ఘనం గా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి దశరథ్ క్లాప్ కొట్టారు. నిర్మాత విజయ భారతి కెమెరా స్విచాన్ చేయగా, నిర్మాతలు టీంకు స్క్రిప్ట్ అందజేశారు. మూవీ యూనిట్ అందరూ వేడుకలో పాల్గొన్నారు. ఈ చిత్రంలో దశరథ్, వాసుకి, ఆడుకలం నరేన్, సమ్మిట గాంధీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మార్చి మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మూవీ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత మురుకుంట్ల అరవింద్ మాట్లాడుతూ "మా అబ్బాయి ఆర్యా మొదటి సినిమాకి కృష్ణ చెప్పిన కథ బావుంటుందని అనిపించింది. చాలా అద్భుతమైన కథ ఇది.

## విరోధం పెట్టుకొని బతకలేవు...
### పట్టుదల వదిలేయ్... టాక్సిక్ టీజర్ విడుదల

'టాక్సిక్' అనే చిత్రంలో రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాకు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తుండగా కెవిఎన్ ప్రొడక్షన్‌లో నిర్మిస్తున్నారు. యశ్ పక్కన ఐదు హీరోయిన్లు నటిస్తున్నారు. గంగా పాత్రలో నయనా తారా, నదియా పాత్రలో కియారా అద్వానీ, ఎలిజెబెత్‌గా హ్యూమా ఖురేషీ, రెబెకాగా తారా సుతారియా, మెలిసాగా రుక్మిణి వసంత్, రాయ్ పాత్రలో యశ్ నటిస్తున్నారు. టాక్సిక్ అనే సినిమా' ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ఉప శీర్షికను యాడ్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. 'ఈ సారి యుద్ధం వేరు... వాళ్ల కుతాంత్రాలు వేరు... అందరితో విరోధం పెట్టుకొని బతకలేవు, పట్టుదల వదిలేయ్' అనే డైలాగ్ మోస్ట్ వైలెంట్‌గా అనిపించింది. మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

